



ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

♦ నిర్మల్ ♦ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం ఫిబ్రవరి 04 , 2024 8 పేజీలు


## రాష్ట్రంలో గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేద్దాం

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**




**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో గ్రామపంచాయతీలను ఆదర్శవంతంగా అభివృద్ధి చేద్దామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యేక అధికారులచే గ్రామపంచాయతీల పాలన అంశంపై అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. **తరువాయి..4లో**

## న్యాయ సేవాధికార సంస్థ ద్వారా చట్టపరమైన సేవలు అమలు

**రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద**



**మంచిర్యాల,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్ :**

న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ సర్వీసెస్ అథారిటీ యాక్ట్ -1987 (39 ఆఫ్ 1987) సెక్షన్ 29 ద్వారా చట్టపరమైన సేవలు అమలు చేయడం జరుగుతుందని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద అన్నారు. శనివారం జిల్లా న్యాయస్థానంలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ హాల్ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సిహెచ్. సంపత్, డి.ఉపనిషద్వని, అలదుల్లా షరీఫ్, జె. ముఖేష్, టి.రవిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ న్యాయ సేవాధికార సంస్థ ద్వారా అందరికీ చట్ట



పరమైన సేవలు అందించడం జరుగుతుందని, పారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. న్యాయ సేవల కోసం స్థానిక భాషలో / ఆంగ్లంలో దరఖాస్తు సమర్పించవచ్చని, పారాలీగల్ వాలంటీర్లు, లీగల్ ఎయిడ్, లీగల్ ఎయిడ్ క్లినిక్లు, స్వచ్ఛంద సామాజిక సేవా సంస్థలచే సలహా పొందిన దరఖాస్తుదారు కూడా ఉచితంగా న్యాయ సేవలు పొందవచ్చని తెలిపారు. తాలుకా, జిల్లా, రాష్ట్ర స్థాయిలో న్యాయ సేవల సంస్థ ద్వారా ఏర్పాటు చేయబడిన న్యాయ సేవల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించేందుకు ఒక కమిటీ ఉంటుందని, దరఖాస్తు అందిన తేదీ నుండి 8 వారాల వ్యవధిలో దరఖాస్తుదారుడు న్యాయ సేవలకు అర్హులా, కాదా నిర్ణయిస్తుందని తెలిపారు. ప్రతి న్యాయ సేవాధికార సంస్థ పానెల్ లాయర్లుగా లీగల్ ప్రాక్టీషనర్ల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. మంచిర్యాల జిల్లాలో నూతన భవన నిర్మాణం, అదనపు కోర్టుల మంజూరు అంశాలపై చీఫ్ జస్టిస్కు నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల, లక్సెట్టిపేట, చెన్నూర్, బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కొత్త సత్తయ్య, కె. సురేందర్, పి. మల్లేష్ గౌడ్, సిహెచ్. మనోహర్, ఎ.జి.పి.లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## బడా వ్యాపారుల కోసం

**- పేదోళ్ల భూములు లాక్కుంటారా..?- ఫోర్ వేను పాత రోడ్డుపైనే నిర్మించాలి**

**- ఫోర్ వే కోసం భూములు లాక్కోవద్దు - బాధితుల ఆందోళన**

**లక్షెట్టిపేట,ఫిబ్రవరి03, సూర్య మేజర్ న్యూస్**



బడా వ్యాపారుల కోసం మా పేదోళ్ల లాక్కోవద్దని ఫోర్ వే నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులు ప్రభుత్వాన్ని, అధికారులను కోరారు. శనివారం వారు పట్టణంలోని ఎల్లమ్మ గుడి ముందర ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. ఎల్లంపల్లి ప్రాజెక్టు కోసం మా భూములు త్యాగం చేశామన్నారు. మిగిలిన ఎకరం, అర ఎకరాన్ని లాక్కొని మా పొట్టపై కొట్టొద్దని అధికారులను కోరారు. గతంలో చేసిన అలైన్ మెంట్ ప్రకారం నాలుగు వరసల రహదారి నిర్మించాలన్నారు. లేదా ఎల్లంపల్లి ప్రాజెక్టు కింద తీసుకున్న భూములను రోడ్డు నిర్మాణానికి వేసుకోవాలన్నారు. కరకట్ట నిర్మించుకుంటే రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లదని పేర్కొన్నారు. ప్రాణలైన అర్పించి తమ భూములను దక్కించుకుంటామన్నారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పేదల భూముల జోలికి రావద్దన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల కోసం మా భూముల జోలికి వస్తే చూస్తూ ఊరుకోమన్నారు. ఈ కార్యక్రమంలో. పడాల కాంతయ్య. ఎంబడి రాజు. కృష్ణ. దేవయ్య. శ్రీకర్. రామస్వామిగోపి .నర్సయ్య, రైతులు పాల్గొన్నారు.

## ప్రతిభను వెలికి తీసేందుకు పోటీ పరీక్షలు : డీఈఓ

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభను వెలికి తీసేందుకే పోటీలను నిర్వహించడం జరుగుతుందని జిల్లా విద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని మంజులాపూర్లో సోషల్ ఫోరం ఆధ్వర్యంలో జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్రస్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థుల ఎంపిక

**నిర్మల్ ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్**



నిర్మల్ పట్టణంలో శనివారం జిల్లాస్థాయి చెకుముకి పోటీలను నిర్వహించారు. జిల్లాలోని 8, 9,10 తరగతి విద్యార్థులకు పోటీలు నిర్వహించగా పట్టణంలోని శాంతినికేతన్ పాఠశాలకు చెందిన విద్యార్థులుప్రతిభ కనబరిచారు. వీరిని డీఈఓ రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి నిర్మల్ జిల్లాకు మంచి గుర్తింపును తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.

సూర్య



శాలివాహణ పవర్ ప్లాంట్ మూతతో

# జీవనోపాది కోల్పోయి రోడ్డున పడ్డ కార్మికులు

- ప్రత్యామ్నాయ కోసం నిరసనలు
- నాలుగో రోజు కొనసాగిన నిరసన దీక్షలు
- యాజమాన్యం మొండి వైఖరి మానుకోవాలి
- హెచ్చెమ్మెస్ నాయకులు




**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**
దశాబ్దాల కాలంగా శాలివాహన విద్యుత్ పరిశ్రమతో జీవనోపాది పొందిన కార్మికులు మూసివేతతో జీవనోపాదిని కోల్పోయి రోడ్డున పడ్డారు.పరిశ్రమ ఏర్పాటు సమయంలో వ్యవసాయ భూములను తక్కువ ధరలకు కొనుగోలు చేసి పరిశ్రమను స్థాపించిన యాజమాన్యం ప్రస్తుతం భూముల రేట్లు పెరగడంతో మూసి వేతకు కుట్రలో భాగమేనని హెచ్చెమ్మెస్ నాయకులు, కార్మికులు, ఆరోపిస్తున్నారు.పరిశ్రమ ఏర్పాటు సమయంలో ఎన్నో రకాలుగా పరిశ్రమతో లాభాలు ఉంటాయని స్థాపించిన పరిశ్రమను పిపిఏ ముగిసిందనే నెపంతో మూసివేతకు యాజమాన్యం పూనుకోవడంతో ఎంతో కాలంగా జీవనోపాదిని పొందిన కార్మికులు,కార్మిక కుటుంబాలు గత 16నెలల నుండి కుటుంబ పోషణ భారంగా మారిందని పేర్కొంటున్నారు.హెచ్చెమ్మెస్ యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న నిరసన దీక్షలు శనివారానికి నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్చెమ్మెస్ నాయకులు మాట్లాడుతూ యాజమాన్యం స్వలాభం కోసం పరిశ్రమను మూసి వేసి కార్మికులను రోడ్డున పడవేయడం అన్యాయమని,కార్మికులకు రావాల్సి లాభాలను చెల్లించకుండా మొండి వైఖరి అవలంబిస్తున్నారని అన్నారు.పరిశ్రమ మూసివేస్తున్నట్లు ప్రకటించి కార్మికులకు చెల్లించాల్సిన లాభాలను చెల్లించకుండా కార్మికులను ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమని అన్నారు.కార్మిక చట్టాల ప్రకారం సంస్థ నడచుకోకుండా ఒంటెద్దు పోకడతో వ్యవహిరిస్తుంని అన్నారు.ఇప్పటికైనా కార్మికులపై కక్ష సాధింపు ధోరణిని విడనాడాలని,కార్మికులకు రావాల్సిన లాభాలను చెల్లించే వరకు హెచ్చెమ్మెస్ నిరసన దీక్షలను విరమించేది లేదని అన్నారు.కార్మికలకు రావాల్సిన డబ్బులను చెల్లించకుంటే రాజకీయ పరంగా పోటీలో నిలవాలని అనుకుంటున్న సంస్థ అదినాయకుని ఆలోచనలను సాగనివ్వమని హెచ్చెమ్మెస్ నాయకుల హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెచ్చెమ్మెస్ నాయకులుశంకర్,కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌ను ఎత్తివేయాలని ప్రజాభవన్‌లో ఫిర్యాదు

**బెల్లంపల్లి,జనవరి03,సూర్య మేజర్ న్యూస్:**
అనధికారికంగా జననివాసాలకు అత్యంత చేరువలో నిర్వహిస్తున్న మున్సిపల్ డంపింగ్ యార్డ్ ను ఎత్తివేయాలని రంగ ప్రశాంత్, సామాజిక కార్యకర్త, వ్యవస్థాపకులు, ప్రధాన కార్యదర్శి, మేము సైతం ఎడ్యుకేషన్ రూరల్ డెవలప్మెంట్ యూత్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ప్రత్యేక అధికారికి ఫిర్యాదు చేయడం జరిగింది. సందర్భంగా వారు మాట్లాడుతూ బెల్లంపల్లి మున్సిపాలిటీ డంపింగ్ యార్డ్ లేదు. కన్నాల శివారు సర్వేనెంబర్ 170లో డంపింగ్ యార్డ్ ను కొన్నాళ్ల క్రితం ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఆ స్థలాన్ని స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్ కు అప్పగించడంతో డంపింగ్ యార్డ్ లేకుండా పోయింది. దీంతో ప్రస్తుతం ఎక్కడ ఖాళీ స్థలం కనిపిస్తే అక్కడ చెత్త డంపింగ్ చేస్తున్నారు. ముఖ్యంగా ప్రభుత్వ విద్యాలయాలకు చేరువలో గోల్ బంగ్లా బస్తి ని ఆనుకొని చెత్తను డంప్ చేస్తున్నారు. ఆ చెత్తకు రాత్రిపూట గుర్తు తెలియని వ్యక్తులు నిప్పు పెడుతుండడంతో విపరీతమైన వాయు కాలుష్యం ఏర్పడుతోంది. సమీపంలో ఉన్న ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర, బాలికల, కాసిపేట బాలుర గురుకుల కళాశాల, టి ఎస్ ఆర్ ఎస్ గురుకుల, జూనియర్ కళాశాల,బెల్లంపల్లి బస్తి ,గోల్ బంగ్లా బస్తీ, గురజాలకు వెళ్లే రహదారిలో ఉన్న ఇందిరమ్మ కాలనీ వాసులతోపాటు లంబాడి తండా గ్రామవాసులు పొగతో ఊపిరిబిక్కిరి అవుతున్నారు. వెంటనే అక్కడి నుంచి డంప్ యార్డును ఎత్తివేయించి, విద్యార్థులకు, ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని కోరారు. అదేవిధంగా లంబాడి తండ గ్రామపంచాయతీకి ప్రత్యేక నిధులు ఇవ్వాలని, గ్రామం ఏర్పడి 100 సంవత్సరాలైనా అంగన్వాడి కేంద్రం లేదని, శాశ్వత భవనాన్ని మంజూరు చేయాలని, గ్రామ క్రీడా మైదానం, పంచాయతీ భవనం మంజూరు చేయాలని కోరడం జరిగింది. బెల్లంపల్లి సహాయ కార్మిక శాఖ జరుగుతున్న అవినీతి విచారణ వేగవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెల్లి సందీప్ - రాష్ట్ర కన్వీనర్ హ్యూమన్ రైట్స్ ఆర్ టి ఐ డిపార్ట్మెంట్, బోగె సత్యం అధ్యక్షుడు మేము సైతం ఎన్.జి.ఓ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం అభినందనీయం.ఎంపిడిఓ రమాకాంత్






**తలమడుగు,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**
విద్యార్థులు విద్యతోపాటు ఆటపాటలతో అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుస్తూ చదువుకున్న పాఠశాలకు మంచి పేరును తీసుకురావాలని ఎంపీడీవో రమకాంత్ అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని శనివారం జడ్పీహెచ్ఎస్ పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు మరియు ప్రాథమిక పాఠశాలలోని చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థులకు పరీక్షల సామాగ్రి ప్యాడ్ , పెన్సిల్,పెన్నులు, షార్పెనార్, ఎరైజర్ మొదలైన సామాగ్రిని ఖోడద్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి మరియు విలాస్ గౌడ్ దంపతులు సొంత డబ్బులతో వీటిని అందించి ఉదారతను చాటుకున్నారు. వీరికి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకట్‌రావు, ఖోడద్ ప్రధానోపాధ్యాయులు కృష్ణకుమారి విలాస్ గౌడ్,మాజీ ఎస్ఎంసి చైర్మన్ గంగన్న, ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## అక్కకొండ బ్రహ్మోత్సవాలకు వేళయే

- ఈ నెల 21 న కళ్యాణం, - 25 న రథోత్సవం, జాతర

**కడెం,ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్**
పరమ పావన గౌతమి గోదావరి నది తీరాన నిర్మల్ జిల్లా కడెం మండలం దిల్దర్ నగర్, ఎలగడప ,సారంగాపూర్ గ్రామాల సమీపంలో దట్టమైన అడవి ప్రాంతంలో వెలసిన శ్రీ అక్క కొండ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 20వ తేదీన ప్రారంభం కానున్నాయి. గోదావరి నదికి చేరువలో దట్టమైన అడవిలో గుట్టలపై వెలసిన స్వామివారి జాతర ,కళ్యాణం, ఇతర పూజలు వైభవంగా ఇక్కడ జరుగుతాయి. భక్తులు ఈ ఆలయ దర్శనానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి కాకుండా నిజామాబాద్ కరీంనగర్ మహారాష్ట్ర నుంచి కూడా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. ఈ మేరకు శ్రీ అక్క కొండ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల పత్రికను ఆలయ అర్చకులు శనివారం రోజున ఆలయ కమిటీ కి అందించడం జరిగింది.ఇందులో ఆలయ కమిటీ చైర్మన్ బుర్ర రాజా రమేష్ గౌడ్ , వైస్ చైర్మన్ తుడిశెట్టి లక్ష్మీరాజం, ప్రధాన కార్యదర్శి దాడిశెట్టి శ్రీనివాస్, కోశాధికారి మందపల్లి రాములు, ఎలగడప , సారంగాపూర్ గ్రామాల నాయకులు, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



# పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

**- ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి**

**- ఏ ఐ ఎస్ బి మంచిర్యాల్ జిల్లా ప్రధానకార్యదర్శి అల్లి సాగర్**

**బెల్లంపల్లి,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి స్థానిక పట్టణ ఏరియాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్బి జిల్లా ప్రధనకార్యదర్శి అల్లి సాగర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కాని పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. బకాయిలు రాక చాలామంది విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి ప్రభుత్వ పాఠశాలలోని మౌలిక సమస్యలతో కొట్టుమిట్టాలాడుతున్నాయని కనీస భవనాలు, ఫర్నిచర్, ఉపాధ్యాయులు, మరుగుదొడ్లు, మంచినీటి సౌకర్యం లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాలలో కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు విద్యకు అందని ద్రాక్ష లాగా ఉందని అన్నారు జూనియర్ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజనం అందించాలని అన్నారు. సంక్షేమ హాస్టల్లో సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో ఉంటున్నాయని కనీస సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. యూనివర్సిటీలలో పరిస్థితి కూడా అధ్వానంగా ఉన్నాయి అధ్యాపక కొరత సమస్యలతో పేరుకుపోయి ఉంది. మోడల్ స్కూల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులరైజేషన్ చేయాలి. వాటిని అభివృద్ధి పరచాలి. ప్రభుత్వ పాఠశాలల్లో కంప్యూటర్ విద్యను ప్రవేశపెట్టాలి అని అన్నారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి అమలు చేయాలని అన్నారు. ఉద్యోగ నోటిఫికేషన్ తక్షణమే విడుదల చేయాలి అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు వంశీ, బిందు, గీత, సాగరిక,శ్రీకాంత్, సాగర్, స్రవంతి, లడ్డు తదితరులు పాల్గొన్నారు.




# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఎమ్మెల్యే



**మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 3, సూర్య మెజర్ న్యూస్:**
మంచిర్యాల గోదావరి తీరంలో ఈనెలలో జరుగనున్న సమ్మక్క సారలమ్మ జాతర సౌకర్యాల ఏర్పాట్లను ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్సాగర్ రావు పర్యవేక్షించారు. శనివారం అధికారులతో కలిసి జాతర పనులను పరిశీలించారు.పనులు వేగవంతం చేయాలని జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగ వద్దని సూచించారు. జాతర నిర్వాహనకు కోరిన వెంటనే జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క కోటి రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఆ నిధులతో మంచిర్యాల, నస్పూర్లో జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. స్నానాల గదులు, తాగునీరు ఇతర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. జాతరతో పాటు శివరాత్రికి పుణ్య స్థానాలకు వచ్చే భక్తులకు కూడా సౌకర్యాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మంచిర్యాల పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, కాంగ్రెస్ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## దహెగావ్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**తలమడుగు,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**
తలమడుగు మండలంలోని దహెగావ్ గ్రామంలో గల జూనియర్ యువసేన యూత్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు 10 గంటలకు అంగరంగ వైభవంగా క్రికెట్ టోర్నమెంట్ను ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి పలువురు ముఖ్య అతిథులు హాజరుకానున్నట్లు యూత్ సభ్యులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ మొదటి బహుమతి రూ.15,001 తలమడుగు జడ్పిటిసి గోక గణేష్ రెడ్డి, రెండవ బహుమతి రూ.11,001 గ్రామఉపాధ్యాయులు త్రియంబకరావు ,మూడో బహుమతి రూ.5,001 మండల నాయకులు కాంతారావులు అందజేస్తున్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ను విజయవంతం చేయడానికి ఆటగాళ్లందరూ హాజరుకావాలని అదేవిధంగా ఈ క్రికెట్ టోర్నమెంట్లో నియమ నిబంధనలు కూడా ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఎవరి క్రికెట్ సామాగ్రి వారే తెచ్చుకోవాలి,ఎంపర్ నిర్ణయమే తుది నిర్ణయం, ఒక జట్టులో ఆడిన ఆటగాడు మరో జట్టులో ఆడరాదు, ఒక ఊరికి చెందిన ఆటగాళ్లు మాత్రమే ఆడాలని, ప్రతి మ్యాచ్కి 8 ఓవర్లు ఫైనల్లో 10 ఓవర్లు ఉంటాయని, టోర్నమెంట్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి హాజరై క్రికెట్ చివరి వరకు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

# పెద్దపల్లి ఎంపీ సీటును ఆగం చంద్ర శేఖర్కే ఇవ్వాలి

**బెల్లంపల్లి, జనవరి 3, సూర్య మేజర్ న్యూస్:**
కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో వున్నప్పుడు ముందుకు వచ్చి 2019 లోక్ సభ ఎన్నికల్లో బి ఆర్ ఎస్ అభ్యర్థిని దీటుగా ఎదుర్కొని మూడు లక్షల నలభై అయిదు వేల ఓట్లు తెచ్చు కొని స్వల్ప ఓట్ల తేడాతో ఓడపోయిన ఆగం చంద్ర శేఖర్ కు ఎం పి టికెట్ ఇవ్వాలని మాదిగ అభ్యుదయ సంఘం బెల్లంపల్లి నియోజక వర్గం నాయకులు కాంగ్రెస్ అధిష్టానాన్ని కోరారు. ఈ రోజు బెల్లంపల్లి పట్టణంలో నియోజక వర్గ ముఖ్య నాయకుల సమావేశంలో వారు తమ సామాజిక వర్గానికి అన్ని రాజకీయ పార్టీలు అన్యాయం చేస్తూ మాలలకు పెద్ద పీట వేస్తున్నారు అని అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు ఒక్క సారి మాత్రమే మాదిగ సామాజిక వర్గానికి చెందిన సుగుణ కుమారి ప్రాతి నిద్యం వహించింది. ఈ సారి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఆగం చంద్ర శేఖర్ కు టికెట్ ఇస్తే ఆయన రాజకీయ అనుభవం మరియు అత్యదిక శాతం మాదిగల ఓట్లు వున్న కారణంగా గెలుపు సులువుగా ఉంటుంది అని సమావేశం అభిప్రాయ పడింది. ఆగం చంద్ర శేఖర్ కు టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ పార్లమెంట్ పరదిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమావేశాలు జరుపుతామని



సమావేశంలో నిర్ణయం తీసుకుంది. మాదిగ అభ్యుదయ సంఘం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసి అమలు చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో జంగపల్లి రాజ మల్లు, మంతెన మల్లేష్,పొట్ల సురేష్,బొంకురీ రాంచందర్,జనగామ మల్లేశ్, అయిాల రామకృష్ణ, జంగాపల్లి రామస్వామి, గొగర్ల కోమురేష్, కుష్ణపల్లి రాజలింగు, గోగార్ల శేఖర్, దూడ రవి, గొగార్ల రాజేశం, కలువల అనిల్ కుమార్, బొడ్డు రవీందర్, పులిపాక స్వామి దాస్, గజ్జి దుర్గయ్య, చిప్పకుర్తి బాపు, గజ్జల రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ ప్రవేశ పరక్షకు ఏర్పాట్లు పూర్తి

**-పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు**
**-బెల్లంపల్లిలో 3 పరీక్షా కేంద్రాలు**
**-త్రాగునీరు మరియు ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు**
**-ఆదిలాబాద్ రీజియన్లోని 14 పరీక్షాకేంద్రాలను పర్యవేక్షిస్తున్న ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి**

**బెల్లంపల్లి,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్:**
తెలంగాణా సాంఘిక సంక్షేమ గురుకుల సిఓఈ (సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్సీ) ప్రవేశ పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు బెల్లంపల్లి సిఓఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. బెల్లంపల్లి లో తాళ్ళ గురిజాల రోడ్ లో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర సిఓఈ, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ రోడ్ లో గల బాలికల గురుకులం మరియు అదే రోడ్ లో శివాలయ దగ్గర ఉన్న కాసిపేట బాలుర గురుకులంలో పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేశామన్నారు. పరీక్షా కేంద్రాల్లో సౌకర్యాలను ఆర్సీఓ కొప్పుల స్వరూపరాణి పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సంబందిత పరిక్షా కేంద్రాలలకు సంబందించిన చీఫ్ సూపరింటిండేంట్ ఫోన్ నంబర్ హాల్టికెట్ లో ఉంటుందని వివరాలకు సంప్రదించవచ్చునన్నారు. ఈ రోజు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందు చేరుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రానికి వచ్చేటప్పుడు విద్యార్థులు హాల్ టికెట్ బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ను,ఎగ్జామ్ ప్యాడ్ తప్పకుండా తీసుకొని రావాలన్నారు. దరఖాస్తు చేసేటప్పుడు ఏమైనా తప్పులు దొర్లిఉంటే దానికి సరైన ఆధారల జిరాక్స్ కాపీలు తీసుకొస్తే సరిచేయనున్నట్లు తెలిపారు.దీనికోసం పరీక్షాకేంద్రంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటుచేసామన్నారు.అదేవిధంగా పరీక్ష హాల్ లో ఇన్విజిలేటర్స్ సహాయంతో ఓయం ఆర్ లో బబ్లింగ్ చేసే విధానంపై అవగాహన కల్పిస్తామన్నారు.



### అధికారుల అశ్రద్ధతో

# కల తప్పిన పొచ్చార జలపాతం

**బోథ్ ఫిబ్రవరి 3సూర్య మేజర్ న్యూస్**

జలపాతలకు నిలయమైన ఆదిలాబాద్ జిల్లా లోని బోథ్ మండలంలో గల పర్యాటక ప్రదేశాల్లో ఒకటైన పొచ్చార జలపాతానికి సందర్శకుల సంఖ్య వేలలో ఉన్నా. వసతులు సరిపడినన్ని లేవు. దీంతో పర్యాటకులు చాలా ఇబ్బంది పడుతున్నారు. అభివృద్ధికి నోచుకోక.సమస్యలతో దర్శనం ఇస్తోన్న పొచ్చార జలపాతం.రాష్ట్రంలోనే గొప్ప పర్యాటక ప్రాంతంగా ప్రాచుర్యం ఉంది.ఈ జలపాతాన్ని సమస్యలు చుట్టు ముట్టాయి. సరైన వసతులు లేకపోవడంతో పర్యాటకులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.ప్రతి ఏడాది



నలుమూలల నుంచే కాకుండా ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర నుంచి వేల సంఖ్యలో పొచ్చార అందాలను చూడటానికి ఇక్కడికి పర్యటకులు వస్తుంటారు.సౌకర్యాలు కల్పించడంలో ఆటవీ శాఖ అధికారులు నిర్లక్ష్యం చూపుతున్నారని పర్యాటకులు మండిపడుతున్నారు.జలపాతం వద్ద అడుగడుగునా సమస్యలే దర్శనమిస్తున్నాయి. జలపాతం వద్ద కనీసం తాగునీరు కూడా ఏర్పాటు చేసిన వారే లేరు. ఎకో టూరిజంలో భాగంగా ఇక్కడ చెక్ డ్యాం, నీటి కొలను, పిల్లల పార్కు, ఏర్పాటు చేశారు, నిర్వహణ లేకపోవడంతో అవన్నీ ప్రస్తుతం వినియోగంలో లేవు. అంతేకాకుండా జలపాతం పరిసర ప్రాంతాలు మత్తు పదార్థాలకు నిలయంగా మారాయి. ఎక్కడ చూసినా చెత్తాచెదారంతోనే దర్శనమిస్తుంది.వేసవిలోనూ జలపాతం నీటి ధారలతో కనువిందు చేసేందుకు పైభాగంలోని చెక్ డ్యాం ఎత్తును పెంచాలన్న ప్రతిపాదన, అదనపు నీటి కొలను, పార్కింగ్ విస్తరణ, తదితర ప్రతిపాదనలు బుట్ట దాఖలయ్యాయి. వర్షాకాలం ఆరంభంతోనే పొచ్చార జలకళ సంతరించుకుంటుంది. అప్పటిలోగా ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకుని నిర్మాణాలను పూర్తి చేసి, అవసరమైన వాటికి మరమ్మతులు చేపట్టి, ఇతర సౌకర్యాలను అందుబాటులోకి తేవాలని పర్యాటకులు కోరుతున్నారు.

## ప్రత్యేక అధికారిని సన్మానించిన గ్రామ నాయకులు



**కడెం,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

కొద్ది రోజుల క్రితం గ్రామాల సర్పంచ్ పదవి కాలం ముగిసిన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలకు ప్రత్యేక అధికారులను నియమించింది. శనివారం రోజున మాసాయిపేట గ్రామానికి వచ్చిన ప్రత్యేక అధికారి రవీందర్ ను గ్రామ నాయకులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్, రాము గౌడ్, రాజేశ్వర్, హైమద్, ఎర్రన్న,రవి, పోషన్న, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రంలో గ్రామపంచాయతీలను

# ఆదర్శవంతంగా అభివృద్ధి చేద్దాం

**- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క)**

మొదటి పేజీ తరువాయి...

ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి మాట్లాడుతూ గ్రామపంచాయతీల అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని, ఈ



నెల 7 నుండి 15వ తేదీ వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రాబోయే వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల దిశగా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లో సర్పంచ్ల పదవి కాలం ముగిసినందున పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించి పాలన కొనసాగించడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామంపై సంపూర్ణ బాధ్యతలు, హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కలిగి ఉండాలని, ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ నెల 7 నుండి 15వ తేదీ వరకు నిర్వహించనున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలలో ప్రజలు, యువత, మహిళలను భాగస్వామ్యం చేయాలని, చివరి రోజున గ్రామసభ నిర్వహించి పారిశుద్ధ్య కార్మికులకు సన్మానించాలని తెలిపారు. ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు, రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని అన్నారు. వరంగల్ జిల్లా మేడారంలో జరుగనున్న సమ్మక్క-సారలమ్మ జాతరకు ప్రజలకు ప్లాస్టిక్ వస్తువులను వినియోగించకుండా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా మిషన్ భగీరథ కార్యక్రమం క్రింద ప్రతి గ్రామానికి త్రాగునీటి సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామపంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 1 కోటి రూపాయలు నిధులు కేటాయించడం జరిగిందని, పైప్లైన్ లీకేజీలు లేకుండా మరమ్మత్తులు చేపట్టాలని, గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్లా కనెక్షన్ పనుల ప్రతిపాదనలు రూపొందించాలని తెలిపారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ అవసరమైన పనులు చేపట్టాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం క్రింద అధిక మొత్తంలో కూలీలకు పని కల్పించాలని, పని ప్రదేశాలలో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులకు యూనిఫామ్ అందించేందుకు జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానంపై ప్రణాళిక రూపొందించి అందించాలని తెలిపారు.

వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్తో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామపంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలనపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలిపారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి, మిషన్ భగీరథ, ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం, పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ తదితర అభివృద్ధి అంశాలపై ఈ నెల 5వ తేదీన జరుగనున్న సమావేశానికి పూర్తి స్థాయి నివేదికలతో సంబంధిత అధికారులు సకాలంలో హాజరు కావాలని తెలిపారు. నూతన పంచాయతీరాజ్ చట్టంపై అధికారులు అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బల్క్ నీటి సరఫరా కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, నర్సరీలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామపంచాయతీల అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణపై అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి బి. శేషాద్రి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, జిల్లాపరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నరేందర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
ఆదివారం, 04 ఫిబ్రవరి 2024

## ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

ఫిబ్రవరి 16న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం కొరకై కాంట్రాక్ట్ కార్మికుల జేఏసీ ఆధ్వర్యంలో బెల్లంపల్లి రీజియన్ సదస్సును ఏఐటీయూసీ కార్యాలయం నస్పూర్ నరసయ్య భవన్లో శనివారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి హాజరైన జేఏసీ నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక ప్రజా వ్యతిరేక రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా 16వ తేదీన దేశవ్యాప్తంగా ఒక్కరోజు సమయం పిలుపునివ్వడం జరిగిందని సమ్మెను విజయవంతం చేయాలని కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అనేక సంవత్సరాలుగా కార్మికులు అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా విభజించి కార్మికులను కట్టి బానిసలుగా చేయాలని చూస్తుందని లాభాలలో ఉన్నటువంటి ఎల్ఐసి రైల్వే తదితర ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని అంబానీలకు కట్టబెట్టాలని కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఉన్న ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటల పని దినంగా మార్చాలని కార్మికులను పనిచేసే యంత్రాలుగా భావించి కార్మికుల హక్కులను కాలరాస్తుందన్నారు సింగరేణిలో పనిచేస్తున్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని కోల్ ఇండియాలో అమలవుతున్న హైపర్ కమిటీ వేతనాలను వెంటనే అమలు చేయాలని లేదా జీవో నెంబర్ 22 ప్రకారం వేతనాలు చెల్లించాలని కార్మికునితో పాటు వారి కుటుంబ సభ్యులకు కూడా ఆస్పత్రిలో వైద్య సౌకర్యం అందించాలని కాంట్రాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేయాలని సింగరేణి సంస్థ లాభాల్లో కాంట్రాక్ట్ కార్మికులకు కూడా లాభాల వాటా చెల్లించాలని గతంలో జరిగిన అగ్రిమెంటును వెంటనే అమలు చేయాలని 20% నీకు తగ్గకుండా బోనస్సు ఇవ్వాలని తదితర డిమాండ్ డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగిందని కాబట్టి యావత్ కాంట్రాక్ట్ కార్మికుల ఐక్యమత్యంగా 16వ తేదీన జరిగే సమ్మెను విజయవంతం కొరకై సన్నద్ధం కావాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ బెల్లంపల్లి, రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్ ఖాన్, దొడ్డిపట్ల రవీందర్, సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం శ్రీనివాస్ గట్టు మహేందర్సం, సంతోష్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు, బ్రహ్మానందం, విశ్వనాథ్, మేకల రాములు,యాదగిరి, జేఏసీ నాయకులు, ఖాతరాజు ప్రభాకర్ చారి, తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను ఉద్యోగ హామీ ఇవ్వకుండా నిరశపరిచారు



**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా పర్యటనకు వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు సిరుల వర్షం కురిపిస్తారు అనుకుంటే డబ్బా కొట్టి వెళ్లిపోయారని మాజీ జెడ్పిటిసి కనక తుకారాం విమర్శించారు . శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడారు బిఆర్ఎస్ హయాంలో జరిగినటువంటి పనులకు శంకుస్థాపనలు తప్ప ఆయన వచ్చి చేసింది ఏమీ లేదని ఎదేవా చేశారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసులను పిట్టలు కాల్చినట్టు కాల్చి ఇప్పుడేమో వాళ్లకి పరామర్శించడం సిగ్గుచేటు అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చేసి డబ్బా కొట్టి వెళ్లిపోయారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు గిరిజనులకు చేసింది ఏమీ లేదు అన్నారు. నిరుద్యోగులకు ఎలాంటి ఉద్యోగ హామీలు ఇవ్వకుండా వెళ్లిపోయారని అన్నారు. ఈ సమావేశంలో ఇంద్రవెల్లి ఎంపీపీ పోటే శోభ బాయి, పిఏసిఎస్ చైర్మన్ మారుతి దోంగ్రే జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ అంజద్, మండల కోఆప్షన్ సభ్యులు జిలాని బెగ్ ఎంపిటిసి మడవి భీమ్రావ్ బిఆర్ఎస్ నాయకులు సుపియన్ ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సభను విజయవంతం చేసినందుకు కృతజ్ఞతలు

**ఇంద్రవెల్లి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**



మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద శుక్రవారం నిర్వహించిన పునర్నిర్మాణ సభను విజయవంతం చేసినందుకు ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముకడే ఉత్తం కృతజ్ఞులు తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకర్లు సమావేశంలో ఆయన మాట్లాడారు. బహిరంగ సభ కార్యక్రమానికి బారి ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేసిన ఎమ్మెల్యేలకు, జడ్పిటిసిలకు ఎంపిటిసిలకు, సర్పంచులకు, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ,నాయకులకు ఇంద్రవెల్లి కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమరే వెంకట్రావు, పట్టణ అధ్యక్షుడు జహీర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యాకూబ్ బెగ్ సర్పంచులు భీం రావ్ మాజీ మండల అధ్యక్షులు సోమారే నాగో రావ్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంను విజయవంతం చేయాలి

**బోథ్ ఫిబ్రవరి 3సూర్య మేజర్ న్యూస్**





మార్చ్ 9 న నిర్వహించనున్న జాతీయ లోక్ ఆదాలత్ కార్యక్రమంను విజయవంతం చేయాలని బోథ్ జూనియర్ సివిల్ జడ్జి బి హుస్సేన్ తెలిపారు ఈసందర్భంగా ఈరోజు బోథ్ కోర్టు ప్రాంగణంలో పోలీసు అధికారులతో ప్రత్యేక సమావేశమును ఏర్పాటు చేసి లోక్ ఆదాలత్ లో సాధ్యమైనంత ఎక్కువ క్రిమినల్ ఎస్.టి.సి చలన కేసులు పరిష్కారం అయ్యేటు చోరవ చూపాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి.పి శ్రీధర్,బోథ్ సి.ఐబీమేష్,ఎస్ఐ రాము,ఇచ్చోడా, నేరేడిగొండ,బజార్ హత్నూర్,గుడిహత్నూర్,సిరికొండ మండలల ఎస్ఐలు కోర్టు పి.సి లు పాల్గొన్నారు.

## నేటి నుంచి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ తరగతులు

**బెల్లంపల్లి,జనవరి 3,సూర్య మేజర్ న్యూస్:**





బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో ఆదివారం (ఫిబ్రవరి 4) నుంచి మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ తరగతులు నిర్వహించనున్నట్లు కేంద్రం గౌరవ అధికారి డాక్టర్ టీఎస్ ప్రవీణ్ కుమార్, కోఆర్డినేటర్ ఎం.గోపాల్ తెలిపారు. బెల్లంపల్లి అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో డిగ్రీ మొదటి సంవత్సరంలో అడ్మిషన్లు పొందిన వారు ఫిబ్రవరి 4, 11, 25, మార్చి 3, 10 తేదీల నాటి ఐదు ఆదివారాలలో నిర్వహించనున్న తరగతులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయా సబ్జెక్టుల వారీగా కౌన్సిలర్లు బోధించే పాఠాలను విని పరీక్షలకు చక్కగా సన్నద్ధం కావాలని గౌరవాధికారి డాక్టర్ టిఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు. రానున్న రోజుల్లో జరగనున్న మొదటి సెమిస్టర్ పరీక్షలకు ఈ పాఠాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. కావున అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం కౌన్సిలర్లు మరియు అభ్యర్థులు అందరూ హాజరై ఈ బోధన తరగతులను విజయవంతం చేయాలని కోరారు. మరిన్ని వివరాలకు బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని అంబేద్కర్ అధ్యయన కేంద్రంలో సంప్రదించాలని సూచించారు.

## పదవీకాలం ముగిసిన సర్పంచ్ కు ఘనంగా సన్మానం

**కుబీర్,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**



కుబీర్ మండలంలోని సిర్పెల్లి (హెచ్)గ్రామపంచాయతీ సర్పంచ్ పబ్బు రాజేందర్ పదవీకాలం ముగిసిన సందర్భంగా ఆయనను కుబీర్ మండల మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ రాజన్న ఘనంగా శాలువాతో సన్మానించారు. అంతేకాకుండా గ్రామపంచాయతీకి ప్రత్యేక అధికారిగా నియమితులైన ఆర్డబ్ల్యూజేఈ రాజన్న ను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### వికాస్ ఉన్నత పాఠశాలలో

## ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కార్యక్రమం

**భైంసా,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని వికాస్ హై స్కూల్లో జాతీయ ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది భైంసా పట్టణ ప్రజలకు ప్రమాదాలు జరిగినప్పుడు లేదా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు,అలాగే ఆపత్కాల సమయంలో అనుసరించవలసిన ప్రాణ రక్షణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో 12 వ బెటాలియన్ చీఫ్ కమాండర్ ఇన్స్పెక్టర్ పింటూ నంది,ఏఎస్పీ సుభాష్ క్రాంతి లాల్ పాటిల్,భైంసా పట్టణ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు,ఆర్డిఓ కోమల్ రెడ్డి, అధికారులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఆరోగ్యం అన్నింటికన్నా విలువైన సంపద

## - రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద

**మంచిర్యాల ప్రతినిధి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్ :**

ఆరోగ్యం అన్నింటికన్నా విలువైన సంపద అని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి సూరెపల్లి నంద అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సింగరేణి అతిథి గృహంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, డి.సి.పి. సుధీర్ రామ్నాథ్ కేకన్, సింగరేణి సంస్థ




శ్రీరాంపూర్ ఏరియా జి.ఎం. బి. సంజీవరెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. పోలీసు గౌరవ వందనం స్వీకరించిన అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో దియాలిబాయ్ లాల్చంద్ చారిటబుల్ ట్రస్ట్ తరుపున వ్యవస్థాపక చైర్మన్ దయానంద్ గౌరి ద్వారా హైదరాబాద్లోని మల్లారెడ్డి నారాయణ హాస్పిటల్, రోటరీ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్, రోటరీ క్లబ్ ఆఫ్ స్మార్ట్ హైదరాబాద్ వారి సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా కోర్టుల యూనిట్, కలెక్టరేట్ సిబ్బంది, న్యాయవాదులు, ప్రజల ప్రయోజనం కోసం మధుమేహం, ఈ. ఎన్.టి., దంత పరీక్షలు, క్యాన్సర్, కార్డియాక్ స్క్రీనింగ్, అవగాహనపై మెగా వైద్య శిబిరం, మెగా న్యాయ అవగాహన శిబిరంను జిల్లా



ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, ఆదిలాబాద్ జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలు మాధవి శాసనకోట, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి, జిల్లా జూనియర్ సివిల్ న్యాయమూర్తులు సిహెచ్. సంపత్, డి. ఉపనిషద్విని, అలదుల్లా షరీఫ్, జె. ముఖేష్, టి.రవి, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డాఎం జి.సి. సుబ్బారాయుడుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి మాట్లాడుతూ మానవ జీవితంలో ఆరోగ్యాన్ని మించిన సంపద లేదని, ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకొని సంతోషంగా జీవించాలని అన్నారు. జిల్లాలో మెగా వైద్య శిబిరం, మెగా న్యాయ అవగాహన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, భవిష్యత్తు ఇలాంటి మరిన్ని కార్యక్రమాల ద్వారా ప్రజలకు సేవలు అందించాలని ఆకాంక్షించారు. మల్లారెడ్డి నారాయణ ఆసుపత్రికి చెందిన వైద్యుల బృందం బ్రెస్ట్, సర్వైకల్, ఓరల్ క్యాన్సర్ పరీక్షలు, ఈ.సి.జి. & 2 డి ఎకో పరీక్షలతో పాటు ఈ.ఎన్.టి., గైనిక్, పల్మోనాలజీ, ఇతర పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిబిరంలో దాదాపు 650 మంది న్యాయవాదులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది ప్రయోజనం పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటీ సభ్యులు, దియాలిబాయ్ లాలచంద్ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు, న్యాయవాదులు, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది, బార్ అసోసియేషన్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం చేసిన యువకుడు

**భైంసా,ఫిబ్రవరి 03,సూర్య మేజర్ న్యూస్**

భైంసా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో వికాస్ రాజ్ అనే పేషెంట్ కు అత్యవసర సమయంలో బి పాజిటివ్ ఎర్ర రక్త కణాలు అవసరం అయ్యాయి. వెంటనే ఆసుపత్రి సిబ్బంది సురేష్ బ్లడ్ డోనర్స్ గ్రూప్ కు సమాచారం అందించారు.గ్రూప్ ద్వారా విషయం తెలుసుకున్న భైంసా పట్టణంలోని కిసాన్ గల్లీకి చెందిన జంగమోల్ల సాయి అనే యువకుడు ఆసుపత్రిలోని రక్త నిధి కేంద్రానికి వచ్చి బి పాజిటివ్ ఎర్ర రక్తకణాలను దానం చేశారు.ఈ సందర్భంగా యువకుడిని రోగి బంధువులు,ఆసుపత్రి సిబ్బంది అభినందించారు.ఈ కార్యక్రమంలో గంగాధర్,సురేష్,బ్లడ్ బ్యాంకు సిబ్బంది గోపి పాల్గొన్నారు.




# ఓబీసీ సాధనకై ఆరెకులస్తుల సమావేశం

## - సమావేశంలో పాల్గొన్న చింతల మానేపల్లి మండల ఆరె కులస్తులు



**చింతలమానేపల్లి,ఫిబ్రవరి03,సూర్య మేజర్ న్యూస్**

ఓబీసీ సాధన కోసం చింతల మానేపల్లి మండల ఆరె కులస్తులు హైదరాబాదులోని ఆరెకుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఓబీసీ సాధన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చింతలమానేపల్లి మండలంలోని బాబాసాగర్, కర్జవెల్లి, బాలాజీ అనుకొడ , గూడెం, గంగాపూర్ తదితర గ్రామాల నుండి ఆరెకుల బాంధవులు పాల్గొని ఓబీసీ సాధన సభను విజయవంతం చేయడం జరిగింది. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కేంద్ర మంత్రి జి కిషన్ రెడ్డి, ఓబిసి జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులులక్ష్మణ్, మాజీ మంత్రివర్యులు ఈటల రాజేందర్, ముతోలు ఎమ్మెల్యే రామారావు పాటిల్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఓబీసీ సాధన కోసం పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఈ సందర్భంగా ఓబీసీ జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఆరె కులస్తులను ఓబీసీలో చేర్చేందుకు సాయి శక్తుల ప్రయత్నం చేస్తున్నామని ఇది వరకే నరే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోనే మీ సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు కచ్చితంగా ఆరె కులస్తులను ఓబీసీ లో చేర్చేందుకు ఆ త్వరలోనే నిర్ణయం ఉంటుందని తెలిపారు. ఈ సభకు బయలుదేరిన వారిలో ఆరెకుల రాష్ట్ర కార్యదర్శి డుబ్బుల వెంకన్న, కర్జవెల్లి సర్పంచ్ చౌదరి నానయ్య, సత్పుతే తుకారం , చాప్లే సుధాకర్, డుబ్బుల మురళి, లాత్కరి శంకర్, చౌదరి చంద్రశేఖర్ , చౌదరి హరి, చౌదరి రంగన్న, చౌదరి నవీన్, డుబ్బుల సంతోష్, దేష్ముక్ బద్రేశ్వర్, నగపురి బాలు, కొంపరి మారు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవి విరమణ ఆత్మీయ సన్మాన

**శ్రీరాంపూర్, ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

పదవి విరమణ పొందుతున్న అధికారి ఎం స్ ర్ కే ప్రసాద్, శనివారం ఇల్లందు క్లబ్లో జూనియర్ ఇంజనీర్ (సివిల్ ) సి ఎం ఒ ఐ - ఎస్ ర్ పి యూనిట్ ఆధ్వర్యంలో పదవి విరమణ



ఆత్మీయ సన్మానం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కే వెంకటేశ్వర్ రెడ్డి , ప్రెసిడెంట్, సి ఎం ఒ ఐ - ఎస్ ర్ పి యూనిట్, బి. సంజీవ రెడ్డి, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్, వారిని శాలువా, మేమొంటో, ఏ్ూలవాలలతో నత్కరించినారు. ఈ సందర్భంగా ఎన్నికల ముందు వరకు సేవలు అందించిన అప్పటి శ్రీరాంపూర్ ప్రెసిడెంట్ ఎం డి అబ్దుల్ ఖాదీర్ , జాయింట్ జనరల్ సెక్రటరీ పి రమేష్ బాబు, ఏరియా ట్రెసరార్ వి దేవేందర్ రెడ్డి, మర్యాద పూర్వకంగా సన్మానించి ఒక మంచి సంప్రదాయాన్ని కొనసాగించారు.బి సంజీవ రెడ్డి , శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మాట్లాడుతూ ప్రసాద్ సింగరేణికి చేసిన సేవలను కొనియాడాతు, పదవి విరమణ తర్వాత భావి జీవితం ప్రశాంతంగా గడపాలని తెలిపారు.కే వెంకటేశ్వర్ రెడ్డి , ప్రెసిడెంట్, సి ఎం ఒ ఐ - ఎస్ ర్ పి యూనిట్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నిక కాబడిన కమిటీ ని అందరికీ పరిచయం చేసి, అధికారుల సమస్యలపై వెంటనే స్పందించి పరిష్కారం దిశగా ప్రయత్నిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అధికారుల సంఘం అధ్యక్షుడు కే వెంకటేశ్వర రెడ్డి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అపెక్స్ సీల్ ఏ వి రెడ్డి, జనరల్ సెక్రెటరీ చంద్రశేఖర్, వైస్ ప్రెసిడెంట్స్ ఏ ల్ మహేష్, కె కిరణ్ కుమార్, జాయింట్ సెక్రటరీ ఆర్ బీమన్న , గౌస్ పాషా , ట్రెజరర్ బి రాము, జాయింట్ ట్రెజరర్ పి కోటేశ్వరరావు పాల్గొన్నారు.



సూర్య



## ఆర్టీసీ డిపోలో రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు




**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

ఆర్టీసీ నిర్మల్ డిపోలో శనివారం డ్రైవర్లకు రోడ్డు భద్రత పై అవగాహన సదస్సును డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి ప్రారంభించారు.ముఖ్య అతిథిగా డిస్టిక్ ట్రాన్స్ పోర్ట్ ఆఫీసర్ అజయ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.సైకిల్ నుండి రాకెట్ నడిపే వారి వరకు అందరూ డ్రైవర్లే డ్రైవర్లు టూ వీలర్ నడిపేటప్పుడు విదిగా హెల్మెట్ ధరించాలని,మీ కుటుంబానికి మీరు పెద్ద దిక్కుగా ఉండాలని,కార్లు బస్సులు నడిపే వారు తప్పకుండా సీటు బెల్టు పెట్టుకోవాలని సూచించారు.ట్రాఫిక్ రూల్స్,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించాలని సిగ్నల్ జంప్ చేయొద్దని,ఎదురుగా వచ్చే వాహనాలపై నమ్మకం పెట్టుకోకుండా మన డ్రైవింగ్ మనం చేయాలని సూచించారు.ఎదుటి వాడు ఎటు నుండి ఎటు వస్తున్నాడో ఎటు వెళ్తున్నాడో గమనిస్తూనే డ్రైవింగ్ చేయాలి.మనపై మన కుటుంబం ఆధారపడి ఉంది డ్రైవింగ్ చేసేముందు మన కుటుంబాన్ని ఒక సారి గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు.ముఖ్యంగా ఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్ బెల్ కొత్తగానే సడెన్లి రోడ్డు మధ్యలోనే బస్సును ఆపేస్తున్నారు.అలాంటప్పుడు మీ వెనకాల వస్తున్న వాహనా దారులు చాలా ఇబ్బంది పడుతుంటారు.బ్రేకులు రాక మీ బస్సులకే గుద్దేస్తుంటారు.వారిని దృష్టిలో ఉంచుకొని బస్సులు ఆపాలి.ఆర్టీసీ డ్రైవర్ అంటే అన్ని రకాల శిక్షణ అనుభవం కలిగిన వారై ఉంటారు.దేశములోనే అందరూ డ్రైవర్లకు మీరు ఆదర్శంగా ఉండాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్లు ఐ. రాజశేఖర్,నవీన్ కుమార్,సూపరిండెంట్ సంతోష్ కుమార్,సెక్యూరిటీ హెడ్ గార్డ్ ప్రభుదాస్,డ్రైవర్లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ఓను మర్యాదపూర్వకంగా కలిసినా యూనియన్ లీడర్ కట్ట రామ్ కుమార్



**బెల్లంపల్లి టౌన్ ,ఫిబ్రవరి 03 సూర్య మేజర్ న్యూస్,**

బెల్లంపల్లి పట్టణం వన్ టౌన్ కు నూతనంగా వచ్చిన ఎస్ హెచ్ ఓ దేవయ్యని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందజేసిన బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు మరియు మాల మహానాడు బెల్లంపల్లి టౌన్ యూత్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ సిఐ ఆదేశాల మేరకు బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆటోలు క్రమశిక్షణలో నిలుపుకోవాలని తగు సూచనలు చేయడం జరిగింది కావున బెల్లంపల్లి వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ ని గౌరవించి ఆటోలు క్రమశిక్షణ పాటించాలని విజ్ఞప్తి చేస్తున్నాం బెల్లంపల్లి ఆటో యూనియన్ ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఆటో డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్ట రామ్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ముబీన్ సలహాదారులు బండారు శ్రీనివాస్ యాదవ్ సల్మాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సూక్ష్మ సేద్యం పరికరాల పంపిణీ

**పెంబి ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్:**

పెంబి మండలంలో పంటలు ఎక్కువగా వర్షధారంగా సాగు అవుతున్నందున రైతులు తమకు అందుబాటులో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకునేందుకు సూక్ష్మ నీటి సేద్యం పరికరాల ఉపయోగాన్ని విస్తృతం చెయ్యాలని వ్యవసాయ విస్తరణ అధికారి రాజ్ కుమార్ తెలిపారు. శనివారం రోజున మండల కేంద్రం లోని రైతువేదికలో రిలయన్స్ ఫౌండేషన్ మరియు సీఆర్డి ఫౌండేషన్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఎంపీడీఓ సుధాకర్ చేతుల మీదుగా రైతులకి సూక్ష్మ నీటి సేద్యం పరికరాలను, మేకల పెంపకందారులకు షేడ్ నెట్ లను మరియు కుట్టు మిషన్ లో శిక్షణ తీసుకుని ఉన్న యువతులకు టైలరింగ్ పరికరాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఈవో మాట్లాడుతూ మండల పరిధిలో సాగు నీటి కొరత సమస్య ఎక్కువగా ఉందని, వర్షా కాలంలో సుమారుగా పదహారు వేల ఎకరాలు సాగులో ఉండగా రబీ లో కేవలం ఆరు వేల ఎకరాలు మాత్రమే సాగవుతున్నట్లు తెలిపారు. సాగు నీటి సమస్యను అధిగమించేందుకు గాను గత ఐదు సంవత్సరాలుగా వ్యవసాయ శాఖ ద్వారా సూక్ష్మ నీటి పరికరాల పై రైతులకు విరివిగా అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గతంలో ఉద్యాన శాఖ ద్వారా యం.ఐ.పి పథకంలో భాగంగా మండల పరిధిలోని ఎస్సీ , ఎస్టీ రైతులకు సుమారుగా 60 వరకు స్ప్రింక్లర్ యూనిట్లను 100% సబ్సిడీ తో పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ ఫౌండేషన్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ సుధాకర్ఏ రెడ్డి, ఏఈవో గంగాజల, ఐకేపీ సీసీ, మరియు రైతులు పాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాల్లో నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి - కలెక్టర్ ఆశిష్ సాంఘ్వాన్



**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్లో శనివారం జిల్లాలోని అన్ని యాజమాన్య ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, మండల నోడల్ అధికారులు ,మండల విద్యాధికారులతో పదవ తరగతి పరీక్షల నిర్వహణ ,సన్నదతపై జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పాల్గొని, మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో గతంలో లాగా నిర్మల్ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా గత సంవత్సరం రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు అందరినీ అభినందించారు. అదేవిధంగా ఈ సంవత్సరం కూడా అదే స్ఫూర్తితో జిల్లాను రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలపాలని,అందుకు అందరూ బాధ్యతతో కృషి చేయాలని తెలియజేశారు. ఉత్తమ ఫలితాలు సాధనకు ఏర్పరచిన 45 రోజుల ప్రత్యేక ప్రణాళిక ప్రకారం కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక్కొక్క యాజమాన్యాల వారీగా రెసిడెన్సియల్, సోషల్ వెల్ఫేర్, మోడల్ స్కూల్, ఆశ్రమ, బీ సీ వెల్ఫేర్, మైనార్టీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, కే జీ బీ వి, జిల్లా పరిషత్ ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో గత సంవత్సర ఫలితాలు, 10 కి 10 జీ పి ఏ సాధించిన వారి వివరాలు, ఐఐఐటి సీట్లు పొందిన వివరాలు,మెరుగైన ఫలితాల సాధనకు వారు అమలు చేస్తున్న విధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు పూర్తి ప్రయత్నంతో విద్యార్థులు 100% ఉత్తీర్ణులు అయ్యేలా చేయాలన్నారు.ప్రతి విద్యార్థి ప్రగతిని విషయాల వారీగా పర్యవేక్షించాలన్నారు. ఉపాధ్యాయులు, వెనుకబడిన విద్యార్థులను దత్తత తీసుకొని, వారు ఉత్తీర్ణులయ్యే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను అవలంబించాలన్నారు.ప్రతి రోజు స్లిప్ టెస్ట్ నిర్వహించాలని, వాటిని మూల్యాంకనం చేసి, విద్యార్థుల వెనుకబాటును గుర్తించి, తగిన అభ్యాసాలు కల్పించాలని తెలిపారు. ముఖ్యంగా గణితం ఆంగ్లము విషయాల పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని తెలియజేశారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పరచి, విద్యార్థులు పాఠశాలకు 100% హాజరయ్యేలా,ఇంటి వద్ద చదివేలా వారికీ అవగాహన కల్పించి, ఎక్కువ కృషి చేసేలా చూడాలన్నారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు అత్యవసరమైతే తప్ప సెలవు పెట్టరాదని సూచించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, మండల నోడల్ అధికారులు మండల విద్యాధీకారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రతి విద్యార్థి యొక్క ప్రగతి వివరాలను రోజు వారీగా తనకు తెలియజేయాలని ఆదేశించారు.అడిషనల్ కలెక్టర్ కిషోర్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు 100% హాజరుకావాలని, అలాగే నిర్వహించే ప్రతి పరీక్ష వ్రాయాలని, విద్యార్థులను వారి ప్రగతి ఆధారంగా గ్రూపులుగా చేసి, వెనుకబడిన వారి పట్ల ప్రత్యేక శ్రద్ధతో , ప్రత్యేక అభ్యాస కృత్యాలు నిర్వహించాలన్నారు. ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విద్యార్థులకు పరీక్షల పట్ల గల భయం తొలగించి, వారిని పరీక్షలకు మానసికంగా సిద్ధం చేస్తూ, తమ పాఠశాల 10వ తరగతి విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. అదేవిధంగా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ మాట్లాడుతూ, ఇవ్వబడిన 45 రోజుల కార్యాచరణ ప్రణాళికను పక్కగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు 100% హాజరును కలిగి ఉండాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు, విద్యార్థుల హాజరు, పరీక్షల సన్నదత గురించి అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతతో పని చేయాలన్నారు. తాను ప్రతీ పాఠశాలను తనిఖీ చేస్తానని, జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.

జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, పదవ తరగతి పరీక్షల్లో గత సంవత్సరం 9071 మందికి 8907 మంది ఉత్తీర్ణత సాధించారని, 99 శాతం ఉత్తీర్ణతతో నిర్మల్ జిల్లా రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిందని, 182 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయని, 267 మంది పదికి పది గ్రేడులు పొందారని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరము మొత్తం 8923 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయనున్నారని తెలిపారు. 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాల సాధనకు 45 రోజుల ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేశామని, దాని ప్రకారం ప్రతిరోజు విషయాల వారీగా స్లిప్ టెస్ట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా ఫిబ్రవరి 5 వ తేది నుండి 12 వ తేది వరకు పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్షలు నిర్వహించనున్నామని, ఈ పరీక్షలకు 100% విద్యార్థులు హాజరయ్యేలా చూడాలని ప్రధానోపాధ్యాయులకు తెలిపారు. ప్రీఫైనల్ పరీక్షలు మార్చి ఒకటి నుండి జరుగుతాయని, అందుకు అనుగుణంగా ముందస్తుగా ప్రత్యేకంగా రెండు ప్రీ ఫైనల్ పరీక్షలు కూడా నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి, గ్రేడులు వారీగా విభజించి, వివరాలను రోజువారీగా జిల్లా కార్యాలయానికి పంపాలని సూచించారు. విద్యార్థులకు ఉదయం, సాయంత్రం ప్రత్యేక తరగతులు కచ్చితంగా నిర్వహించాలని, ఆ తరగతులలో, కఠిన అంశాలను రివిజన్ చేస్తూ, విద్యార్థుల సందేహాలను తీర్చాలని సూచించారు. అదేవిధంగా మండల విద్యాధికారులు, మండల నోడల్ అధికారులు, సెక్టోరల్ అధికారులు మరియు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రభుత్వము ద్వారా ఎస్ సి ఈ ఆర్ టి వారు అందించిన అభ్యాస దీపికలను విద్యార్థులచే ఎక్కువగా సాధింపజేయాలని, వెనుకబడిన వారి పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు.ఈ సం. పదవ తరగతి పరీక్షలు మార్చి 18 నుంచి జరగనున్నాయని, ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల నుండి మొత్తం 8923 మంది ఈ పరీక్షలు రాయనున్నారని, అందుకోసం జిల్లాలో 47 పరీక్ష కేంద్రాలు ఏర్పరిచామని, పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు గోపీచంద్, రాజేశ్వర్ గౌడ్, అంభాజి, గంగాధర్, సెక్టోరల్ అధికారులు నర్సయ్య, శ్రీదేవి, ప్రవీణ్ కుమార్, లింబాద్రి,మండల విద్యాధీకారులు శంకర్, సుభాష్, మైసాజీ, మధుసూధన్, చంద్రకాంత్, ముత్యం, మండల నోడల్ అధికారులు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు,అన్నీ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి - మంత్రి సీతక్క

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**



గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ, సీతక్క అన్నారు. ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు గ్రామాలలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా ప్రణాళికబద్ధంగా చర్యలు ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలి ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులు త్వరితగతిన గ్రౌండ్ చేయాలి ప్రత్యేక అధికారుల తో గ్రామ పంచాయతీల పాలన అంశం పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి మంత్రి మాట్లాడుతూ గ్రామాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రాబోయే వేసవి కాలంలో ఎట్టి పరిస్థితుల్లో తాగునీటి ఇబ్బందులకు గురికాకుండా పకడ్బందీ కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) ప్రత్యేక అధికారులచే గ్రామ పంచాయతీ పాలన నిర్వహణ పై పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియాతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. గ్రామాల్లో సర్పంచ్ లు పదవి కాలం ముగిసినందున మళ్ళీ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు ప్రత్యేక అధికారులతో పాలన సాగించాలని, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రతి గ్రామానికి మండల స్థాయి అధికారులు ప్రత్యేక అధికారిగా నియమించామని మంత్రి అన్నారు.ప్రత్యేక అధికారులుగా నియమితులైన వారికి గ్రామం పై సంపూర్ణ బాధ్యత హక్కులు ఉంటాయని, ప్రత్యేక అధికారులు నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన కల్పించుకొని, గ్రామ పంచాయతీ విధులను సమర్థవంతంగా నిర్వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే దిశగా కృషి చేయాలని మంత్రి సూచించారు.ఫిబ్రవరి 7 నుంచి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహించాలని, ప్రజలను యువతను మహిళలను భాగస్వామ్యం చేస్తూ గ్రామాలను అద్దంలా తయారు చేయాలని, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చివరి రోజున గ్రామసభ నిర్వహించాలని పారిశుద్ధ కార్మికులను సన్మానించాలని మంత్రి సూచించారు .ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ లో భాగంగా గ్రామంలోని ప్రభుత్వ కార్యాలయాలు రోడ్లు శుభ్రం చేయాలని, పిచ్చి మొక్కలను తొలగించాలని, ఓవర్ హెడ్ ట్యాంకులను శుభ్రం చేసుకోవాలని, గ్రామంలో ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలందరిని భాగస్వామి చేస్తూ అవగాహన కల్పించాలని, ప్లాస్టిక్ రహిత గ్రామాల రూపకల్పన దిశగా కార్యాచరణ రూపొందించాలని మంత్రి అన్నారు.రాబోయే వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక అధికారులు త్రాగునీటి సరఫరా పై దృష్టి సారించాలని, మిషన్ భగీరథ కార్యక్రమం కింద ప్రతి గ్రామానికి త్రాగునీరు బల్క్ సరఫరా జరుగుతుందని, గ్రామంలో అంతర్గత సరఫరా బాధ్యతలను గ్రామ పంచాయతీకే అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, త్రాగునీటి ఇబ్బందులను అధిగమించేందుకు ప్రభుత్వం ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి కోటి రూపాయలు నిధులు కేటాయించిందని మంత్రి అన్నారు. గ్రామాల్లో పచ్చదనం పెంపొందించేలా మొక్కల సంరక్షణకు ప్రాధాన్యత కల్పించాలని, అందుబాటులో ఉన్న ఆర్థిక సంఘం నిధులను సమర్థవంతంగా వినియోగించుకుంటూ గ్రామాల్లో అవసరమైన పనులు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద అధిక మొత్తంలో కూలీలకు పని దొరికేలా చూడాలని, వర్కింగ్ సైట్ లో ఉపాధి కూలీలకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని, ఉపాధి హామీ కింద మంజూరు చేసిన పనులను త్వరితగతిన గ్రౌండ్ చేయాలని మంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా మాట్లాడుతూలి గ్రామ పంచాయతీలలో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైన నేపథ్యంలో నూతన పంచాయతీరాజ్ చట్టం, గ్రామపంచాయతీ వీధి నిర్వహణ విధానాలు వంటి అంశాలపై ప్రత్యేక అధికారులకు అవగాహన కల్పిస్తూ ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఆయన జిల్లా కలెక్టర్లకు సూచించారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటికి ఇబ్బందులు రాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామంలో త్రాగునీటి కనెక్షన్లపై సర్వే నిర్వహించి, ఇంకా నల్లా కనెక్షన్ లేని ఇండ్లు గుర్తించాలని అన్నారు.త్రాగునీటి సరఫరాకు సంబంధించి ఆర్థిక సంఘం నిధులను వినియోగించుకునే అవకాశం ఉందని, అవసరమైన చోట నీటి లీకేజీ మరమ్మత్తు పనులు, నీటి సరఫరా పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు.గ్రామంలో అంతర్గత నీటి సరఫరా, నూతన నల్ల కనెక్షన్ పనుల ప్రతిపాదనలు తయారుచేసి జల్ జీవన్ మీషిన్ ద్వారా నిధులు పొందాలని తెలిపారు.

ఉపాధి హామీ పథకం కింద మంజూరైన పనులు ఎన్నికల కంటే ముందే గ్రౌండ్ అయ్యేవిధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు.ప్రభుత్వం గురుకులాలు పాఠశాలల్లో విద్యార్థులకు అందించే స్కూల్ యూనిఫాం లు స్వయం ఉపాధి మహిళా సంఘాల ద్వారా కుట్టించాలని ప్రభుత్వం భావిస్తుందని, ఇందుకోసం జిల్లా స్థాయిలో అనుసరించాల్సి విధానం పై ప్రణాళిక రూపొందించి సమర్పించాలని అన్నారు. పంచాయతీలో తప్పనిసరిగా పంచాయతీ కార్యదర్శి ఉండే విధంగా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని అన్నారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నలిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్. మాట్లాడుతూ జిల్లాలో త్రాగునీటి లీకేజీలపై సర్వే నిర్వహించి వాటి మరమ్మత్తుకు అవసరమైన చర్యలు రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు గురి కాకుండా అవసరమైన అన్ని చర్యలు ప్రణాళికాబద్ధంగా చేపడతామని, గ్రామాలలో త్రాగునీటి సరఫరా కాని వాటిని గుర్తించి, అక్కడికి సైతం నీటి సరఫరా అయ్యే విధంగా అవసరమైన కార్యాచరణ అమలు చేస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ప్రత్యేక అధికారుల ద్వారా గ్రామ పంచాయతీల పాలన నిర్వహిస్తామని వారికి నూతన పంచాయతీరాజ్ చట్టం పై అవగాహన కల్పిస్తామని అన్నారు. ప్రతి గ్రామానికి ఒక ప్రణాళిక రూపొందించుకొని ప్రత్యేక పారిశుధ్య డ్రైవింగ్ విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ ఫైజాన్, అహ్మద్ జిల్లా పంచాయతీ అధికారి శ్రీ లత, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి విజయలక్ష్మి , జడ్పీ సీఈఓ సుధీర్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ సర్పంచ్ లకు ఘన సన్మానం

**పెంబి ఫిబ్రవరి 03, సూర్య మేజర్ న్యూస్:**




గత ఐదేళ్లుగా గ్రామ ప్రథమ పౌరులుగా ప్రజలకు సేవ చేయడం సంతృప్తిని కలిగించిందని పెంబి మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు అన్నారు. శనివారం పెంబి మండల కేంద్రంలో సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి పదవి విరమణ పొందిన సర్పంచులు ఉప సర్పంచ్ లకు మండల ఎంపీడీఓ, ఎంపీవో, ఎంపీటీసీ, కార్యదర్శులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సర్పంచులు మాట్లాడుతూ గత ఐదేళ్ళు గ్రామ సర్పంచ్ గా ప్రజలకు సేవ చేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయడం సంతృప్తిని కలిగించిందని తెలిపారు. ప్రజలు మరో సారి అవకాశం కల్పించి ఆశీర్వదిస్తే గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామని ఆశాభావం వ్యక్తం చేసారు. గతంలో చేపట్టిన అభివృద్ధి పనుల పెండింగ్ బిల్లులను ప్రభుత్వం మంజూరు చేసేలా చర్యలు చేపట్టాలని మండల ఎంపీడీఓ, ఎంపీవో లను కోరారు.ఐదేళ్ళు గ్రామాల అభివృద్ధికి కృషి చేసిన సర్పంచ్ లకు ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి,ఎంపీవో రత్నాకర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సుధాకర్ రెడ్డి, ఎంపీవో రత్నాకర్ రావు, వైస్ ఎంపీపీ గంగారెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సల్ల నరేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ సల్ల స్వప్నిల్ రెడ్డి, సర్పంచ్లు సుధాకర్, రాధా రమేష్, సునీత శ్రీనివాస్, రాజు, తానాజీ,కార్యదర్శి అనిల్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## దాతలు ముందుకు వచ్చి నిరుపేద కుటుంబం ను ఆదుకోవాలి...పెద్దల శ్రీనివాస్

**ఖానాపూర్ టౌన్,ఫిబ్రవరి 03 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణం అశోక్ నగర్ కు చెందిన వద్యాల భూమేష్ కు బి.పి. ఎక్కువ కావడంతో ఆయన తలలో రక్తము గడ్డ కట్టింది.మెరుగైన చికిత్స కోసం అతనిని హైదరాబాద్ పంపించినారు. ఆపరేషన్ కు 15 లక్షలు ఖర్చు అవుతాయని డాక్టర్లు చెప్పినారు. కడుపేదరికంలో ఉన్న వీరికి 15 లక్షలు చెల్లించే స్తోమత లేదు. దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సాయం చేయాలని ఆయన భార్య పిల్లలు కోరడంతో పెద్దల శ్రీనివాస్ కుమార్తె అక్షర స్ఫూర్తి తాను జమ చేసుకున్న 3000 రూపాయలు వారికి ఆర్థిక సహాయం అందించింది. ఆర్థిక సహాయం అందించిన చిన్నారిని పలువురు అభినందించారు. అక్షర స్ఫూర్తి తండ్రి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇంకెవరైనా దాతలు వారికి సహాయం చేయాలనుకుంటే డైరెక్ట్‌గా వచ్చి గాని లేదా 7330762164 నెంబర్ కు ఫోన్ పే ద్వారా గాని సహాయం అందించాలని అన్నారు.

## సాంఘిక శాస్త్ర ప్రతిభ పాటవ పరీక్ష

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సౌజన్యంతో నిర్మల్ జిల్లా కేంద్రంలోని సిరి ఫంక్షన్ హాల్ లో 10వ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పరీక్షను శనివారం నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులు హైదరాబాదులో నిర్వహించే పరీక్షకు హాజరు కావలసి ఉంటుందని తెలిపారు. ఇందులో ముఖ్య అతిథిగా డీఈఓ రవీందర్ రెడ్డి హాజరయ్యారు.

## వాకింగ్ ట్రాక్ పై పిచ్చి మొక్కల తొలగింపు

**నిర్మల్ ఫిబ్రవరి 3 సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ వద్ద వాకింగ్ ట్రాక్ పై పిచ్చి మొక్కలు తొలగిస్తున్నామని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు అన్నారు. వాకింగ్ ట్రాక్ పై పిచ్చి మొక్కలు పెరిగి వాకర్స్ ఇబ్బందులు పడడంతో శనివారం మున్సిపల్ సిబ్బంది పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఇందులో శానిటరీ ఇన్స్పెక్టర్ దేవిదాస్, జవాన్ భాశెట్టి సంతోష్ ఉన్నారు.

## అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం పై అవగాహన

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని భాగ్యనగర్ కాలనీలో జిల్లా న్యాయస్థానం వారి ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జ్ అజయ్ కుమార్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ రాజలింగం అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ న్యాయవాది లింగాగౌడ్, అడ్వకేట్ మధుకర్, కోఆర్డినేటర్ మల్లికార్జున్ ఉన్నారు.

## అల్ఫోర్స్, ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం

**నిర్మల్ ఫిబ్రవరి 3, సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులకు విద్యతో పాటు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని మరియు అందులో పాల్గొనేలా ప్రోత్సాహకాలను అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా? వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక ఆదర్శనగర్‌లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థిని జాతీయ స్థాయి కరాటే పోటీలలో బంగారు పతకం సాధించడంపట్ల ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలలో ఎన్నో విషయాలు నేర్చుకునేవి ఉంటాయని ప్రత్యేకంగా విజయాలను సాధించే విధానాలను తెలుసుకుంటామని చెప్పారు. క్రీడల్లో లభించే లాభాలు మరే ఇతర అంశాల్లో సాధ్యం కాదని చెప్పారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలవలన పాఠశాల విద్యా ప్రణాళికలో భాగంగా విద్యార్థులను వివిధ పోటలకు ఎంపిక చేయడమే కాకుండా అందులో విజయాన్ని సునాయాసంగా అందుకోవడానికై ప్రోత్సాహాన్ని అందిస్తున్నామని చెప్పారు.ప్రాథమికంగా విద్యార్థులకు పాఠశాలలో ఎంపిక పరీక్ష నిర్వహిస్తామని అందులో ప్రతిభను కనబరచిన వారికి పోటీలకు ఎంపిక చేస్తామని వారు చెప్పారు. ఈ క్రమంలో ఇటీవల కాలంలో మంచిర్యాల్ జిల్లా కేంద్రంలో నిర్వహించినటువంటి పి.యస్. ఆర్ మొదటి జాతీయ ఓపన్ ఆల్ స్టైల్స్ కరాటే చాంపియన్షిప్-2024 కటా విభాగంలో పాఠశాలకు చెందినటువంటి కాసం సమన్యు, వైట్ బెల్ట్ పాటు బంగారు పతాకాన్ని సాధించాడని హర్షం వ్యక్తం చేశారు.బంగారు పతకం సాధించడంపట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ విజేతకు పుష్పగుచ్ఛంతో పాటు ప్రశంస పత్రాన్ని అందజేసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం , విద్యార్థులు పాల్గొన్నారు.